అడల్ట్స్ ఓన్లీ కథ



# పందెం

ముగ్ధమోహన మంజుల మాధవీ మధుర మంగళమూర్తిలా ఆ గదిలో అడుగు పెట్టింది శోభనపు పెళ్ళి కూతురు పద్మ. పందిరిమంచం మీద పూల మాలల తోరణాల్ని వొత్తిగించుకుని వెలితెలిపూలతో నేసినట్టున్న బట్టలతో తన దగ్గరకి తరలి వచ్చి భర్త ఏమంటాడా- అని ఎదురు చూస్తోంది.

''పందెం!'' అన్నాడు సుధాకర్.

భర్త నోటి వెంట వచ్చిన మొదటి మాటకి గతుక్కుమంది.

''నువ్వు లోపలకి వచ్చిన వెంటనే ఏమనుకున్నావో నేను చెపుతా! నేను గెలిస్తే నీ గొలుసు నాది. నువ్వు గెలిస్తే నా గొలుసు నీది!''

అతనన్న మాటల తీరు ఆమెకు నచ్చింది. ఆమె అధరాలు మురిపెంగా అరవిచ్చుకున్నాయి.

''పందేనికొప్పుకున్నావా మరి?''

''నా మనసులోని మాట మీకెలా తెలుస్తుంది?'' అంది బొటన వేలితో నేలని మీటుతూ.

''నాకు తెలుసు''

''నేనబద్ధం చెపితే?'' అంది గోముగా.

''నువ్వబద్ధం చెప్పవని నాకు తెలుసు'' అప్రయత్నంగా ముందుకో అడుగు వేసి ''సరే, చెప్పండి'' అంది కుతూహలంగా.

''తలుపు దగ్గర నిలబడ్డావేం- దగ్గరగా రా అని నేనంటానని అనుకున్నావు. అవునా?''

''వింతేముంది? ప్రతి పెళ్లికూతురు అలాగే అనుకుంటుంది''

''నువ్వలాగే అనుకున్నావు. అవునా కాదా?''

అవునన్నట్టు తలవూపింది.

''మరి గెలుపు నాదే కదా!''


ఆమెకిదేదో గమ్మత్తుగా ఉందనిపించి నిరభ్యంతరంగా గొలుసు తీసిచ్చింది. దాన్నతను తన లాల్చీ జేబులో పెట్టుకుని తలగడ కింద నుంచి ఏదో చిన్న పెట్టెని బయటకు తీసి దాంట్లోని నెక్లెసుని ఆమెకిచ్చాడు. చతురుడే! ఆమె మనసు మురిసింది. అతని చేతివేళ్లు ఆమె మెడ మీద సుతారంగా తగిలినప్పుడు పరవశంతో ఆమె వొళ్లు జల్లుమంది.

''నీ మెళ్లోని నెక్లెసు బిక్కముఖం వేసింది''

ఆమెనొసలు చిట్లించింది.

ఇదేమి భావన?

''నీ కంఠాని




తటవర్తి రామచంద్రరావు

కున్న అందం తనకి లేకపోయిందే అని!''

ఎంత రసపిపాసి! తన మెడ మీద ఏ క్షణంలోన యినా ముద్దుపెట్టేలా ఉన్నాడనిపించి అతనివైపు తమకంగా చూసింది.

''పందెం!''

ఆమె నవ్వకుండా ఉండలేకపోయింది. ''దేనికి?''

''నేను గెలిస్తే నీ రిస్టువాచీ నాది. నువ్వు గెలిస్తే నా రిస్టు వాచీ నీది''

ఎవరు గెల్చినా ఆ వస్తువులు తమ మధ్యనే ఉంటాయి కదా! తన సిగ్గు పోగొట్టాలని భర్త ఈ చతురతనుపయోగిస్తున్నాడని ఆమె అనుకుంది!

''ఏమిటాలోచిస్తున్నావు?''

''ఏం లేదు. మీ పందెం దేనికో చెప్పండి''

''నీ బియ్యెస్సీ డిగ్రీలో నీకు ఫస్టుక్లాసు వచ్చింది. అవునా!''

''నాకు మీ ఊళ్లో జాబ్ కోసం అప్లయి చేద్దామని మా అన్నయ్య నా సర్టిఫికెట్లు ఫేక్స్ చేశాడు. మీకా సంగతి తెలుసని నాకు తెల్సులెండి.'' అంది ఆమె పరిహాసంగా.

''మరీ అలాగనకు. నీకేయే సబ్జెక్టులో ఎన్ని మార్కులొచ్చాయో చెప్పగల్ను''

ఆమె ఆశ్చర్యపోతూ ''చెప్పండి'' అంది.

అతను పొల్లు పోకుండా అన్నీ కరెక్టుగా చెప్పాడు. ఆమెకి నిజంగానే అద్భుతమనిపించింది. అంతలోనే తన గురించి ఎంత గుర్తుపెట్టుకున్నాడో అని ముచ్చటపడింది. పెళ్లికి ముందే ఎంత శ్రద్ధ! ఇక నుంచి తననెంత ప్రేమగా చూసుకుంటాడో అని పరమానందపడింది. సంతోషంగా పందెంలో ఓడిపోయినట్లు ఒప్పుకుని తన రిస్టువాచీని తీసిచ్చేసింది.

దాన్ని కుడివైపు లాల్చీ జేబులో వేసుకుని ఎడం వైపు జేబులోంచి ఓ చిన్న పెట్టె తీసి దాంట్లోని కొత్త రిస్టువాచీని తీసి ఆమె చేతికి పెట్టాడతను. ఎంత సరసుడు! వింతైన పరవశంతో ఆమెకొళ్లు జల్లుమంది!

''ముచ్చెంగా మూడో పందెం!''

''ఈమాటు దేనికి?''

''నీకు కర్ణాటక మ్యూజిక్‌లో డిప్లొమో వచ్చింది. అవునంటే నీ ఉంగరం నాది. కాదంటే నా ఉంగరం నీది''

''ఆ సంగతి మన పెళ్లిచూపులనాడు మా అమ్మ అత్తయ్యగారితో చెపుతూంటే మీరు వినుంటారు. ఇందులో గొప్పేముంది?'' అంది ఆమె.

''ఎవరని నిర్ణయించేదిరా, నిన్నెట్లారాధించేదిరా నరవర - అన్న త్యాగరాజ కృతిని నువ్వు దేవామృత వర్షిణి రాగంలో మీ కాలేజీలో పాడినప్పుడు నీకు మెరిట్ సర్టిఫికెట్ వచ్చింది. అవునా!''

'ఓ మైగాడ్! తనంటే ఎంత ప్రేమ లేకపోతే ఇన్ని వివరాలు తను సేకరించి చెప్పగలుగుతాడు! తాను పందెమోడితేనేం అతని మనస్సు గెలుచుకుంది' సంబరపడుతూ తన ఉంగరాన్ని తీసి అతనికిచ్చేసింది.

తన జేబులోంచి డైమండ్ రింగ్ తీసి ఆమె వేలికి పెట్టి ఆమెను పరమాశ్చర్యంలో ముంచేశాడతను. ఆమె దాన్ని చూసుకుని మురిసిపోతుండగా మళ్లీ ''పందెం!'' అన్నాడు. ఏమిటన్నట్లు కళ్లింత చేసి చూసింది.

''ఇక్కడ నీ గుండెల మీద పుట్టుమచ్చ ఉంది''

ఆమె ఉలిక్కిపడి సిగ్గుతో ముడుచుకుపోయింది.

''ఉంటే నాది గెలుపు. లేకపోతే నీది''

''అబ్బ, ఏమిటండీ ఈ పందెం?''

''కాదేదీ పందేనికి అనర్హం అన్నాడు కవి. ఇంతకీ చెప్పు. నేనే గెల్చాను కదా!''

''సరే, మీకేమివ్వాలి నేనోడిపోతే!'' అంది బుంగమూతి పెడుతూ.

''నీ జాకెట్టు!''

''ఛ! ఏమిటా అల్లరి?''

''నిన్నలరించటానికే!''

''మీరోడిపోయారు లెండి''

''నేనోడిపోయానని తెలియాలంటే నువ్వు నీ జాకెట్టు విప్పి చూపించాలి!''

''అబ్బ, ఏమిటండీ ఈ చిలిపి మాటలూ మీరూ!'' అంది సిగ్గుతో ముఖాన్ని కప్పుకుంటూ.

ఆమె చేతివేళ్లు పుణికిపుచ్చుకుని ''నీ పుట్టుమచ్చ గురించి నాకు నీ అర్ధమొగుడు చెప్పింది. అదే మా చెల్లాయి. నీ బెడ్రూములో దూరినప్పుడు నీ అంతఃపుర రహస్యం తెలుసుకుందిట. నువ్వు సగం ఓడావు. నేను సగం ఓడాను. కనుక నేను నా లాల్చీ విప్పేస్తాను. నువ్వు నీ జాకెట్టు నాకిచ్చెయ్!'' అన్నాడు.

తొలి రాత్రి రసమయ జగత్తులో కొట్టుకుపోయిన పద్మ సుధాకర్ వేసిన పందెంలో ప్రతీసారీ ఓడిపోటానికి మనస్ఫూర్తిగా సిద్ధమైంది!

★ ★ ★

భర్త వేసే 'పందెం' శోభనరాత్రికే పరిమితం కాదని, తన వరకే సరిపోలేదని ఎవరితో వ్యవహరించినా అతనికదో ఊతపదమైపోయిందని వాస్తవంలో ప్రతి దానికీ డబ్బుతో ముడిపెడతాడని పద్మకి



## కాదనగలనా?

కొన్ని అవకాశాల్ని మనకాదంటే ఆతర్వాత బాధపడాల్సి వస్తుంది. 'కల్‌హో నాహో' చిత్రంలో షారుక్‌ఖాన్‌తో కలిసి నటించే అవకాశాన్ని కాదన్న కరీనాకపూర్ ఇప్పుడు మళ్లీ అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తోంది. రాంగోపాల్‌వర్మ కొత్త చిత్రం 'టైం మెషీన్'లో ఆమె షారుక్‌తో కలిసి నటిస్తోంది. ఇంతకు ముందీ భామ అశోకలో నటించింది. ఇదిలా ఉంటే హరీ బవేజా కొత్తచిత్రం 'లవ్ స్టోరీ 2006'నుంచి ఆమె వైదొలిగింది. వర్మ చిత్రం కోసం ఆమె ఈ పని చేసిందంటారా?

ఆ మర్నాడే తెలిసి వచ్చింది!

''మీ అక్కయ్య పచ్చచీర కట్టుకుంది. పందెం!'' అన్నాడు తను బావమరిదితో. లోపలకి వచ్చి చూసి తను పందెంలో ఓడిపోయిన ఏభై రూపాయలు బావగారికిచ్చి వచ్చి ''నువ్వు పచ్చ చీర కట్టుకున్న సంగతి అక్కడెక్కడో కూర్చున్న బావగారికెలా తెలిసిందే అక్కా!'' అన్నాడు వాడ మాయకంగా. సత్యనారాయణవ్రతం వేళ పెళ్లిలో తాము పెట్టిన పచ్చచీర కట్టుకోమని తాను శోభనపు గది దాటి వెళ్లిపోతుండగా పద్మకి చెప్పాడతను. పడకటింటి రహస్యాన్ని తమ్ముడికెలా చెపుతుంది? నవ్వి ఊరుకుంది.

తర్వాత పీటల మీద తనకి గోధుమరంగు సఫారీసూటు పెడుతున్నారని మరదలితో పందెం కాసి పాతిక రూపాయలు గెల్చుకున్నాడతను. ''మనం పెట్టబోయేది గోధుమ రంగు సూటని నీకే తెలియదు కదా- బావగారికెలా తెల్సిందే అక్కా!'' అంది చెల్లెలు అమాయకంగా! క్రితంరోజున షాపుకి వెడుతూ బావగారిని తన అన్నయ్య అడగటం తాను వింది. అప్పుడెందుకని మొహమాట పడిన వాడు ఇప్పుడు మరదలి దగ్గర పందెం కాయటంలో క్షణం వెనుకాడలేదు. భర్తని తక్కువ చేసి చెప్పలేక నవ్వి ఊరుకుంది.

ఆ తర్వాత టీవీలో ఎలక్షను రిజల్ట్సు వస్తూంటే ''తెలుగుదేశం చిత్తుగా ఓడిపోవటమే కాదు పార్లమెంటులో ఐదారు సీట్లకన్నా రావు'' అని తన పినతండ్రితోనే పందెం కాసి అతను వంద రూపాయలు గెలుచుకునేసరికి ఆమెకి ప్రాణం ఉస్సురుమంది. తన పుట్టింట్లో మరో రెండు రోజులుండమని తల్లీదండ్రీ బ్రతిమాలుతూంటే మరి కాసేపు పోతే వాళ్లతోనే ఏదో పందెం కాస్తాడు మొగుడని భయపడిపోయి ''ఆయన త్వరగా వెళ్లాలిటమ్మా!'' అని తనే వకాల్తా పుచ్చుకుని చెప్పేసింది.

తానత్తారింటికి వచ్చినా అతని తీరులో మార్పు లేదు. తమ్ముడు, చెల్లెలు, వదిన అని చూడడు. అందరితోటీ పందెమే! పైన అద్దెకున్న అనంత నారాయణగారితోనూ పందెమే! పక్కింటి ప్రభాకరం తోటీ పందెమే! చివరకి రోజూ ఆఫీసులో ఎవరితోనో ఏదో ఒక పందెం కాసి వచ్చానని తనంతట తానే చెపుతూ వచ్చాడు. మార్కెట్లో ఆనాటి బంగారం ధర గురించి, షేర్ మార్కెట్ సెన్సెక్స్ గురించి, టెన్త్‌క్లాస్ పరీక్షా ఫలితాల గురించి, ఆ వేళ వర్షం కురవటం గురించి... ఇదీ అదీ అని లేదు. అక్కడెక్కడో అమెరికాలో జార్జిబుష్ గెలవటం గురించి కూడా పందెం కాసి గెలిచాడతను.

మొదట్లో అతని జనరల్‌నాలెడ్జికి, పరిశీలనకి, చతురతకి తనకెంతో సంతోషంగా, సంబరంగా, సరదాగా అనిపించింది. కానీ వ్యక్తిగత విషయాల్లోకి వెళ్లి పక్కింటాయన పెళ్లానికి 'ఇన్నేళ్లు' అని సరాసరి అతనితోనే పందెం కాసేసరికి పద్మకి తలకొట్టేసినట్టయింది. అతను చనువున్న వాడు కనుక సరిపోయింది. లేకపోతే ఎంత రాద్ధాంతమయ్యేది?

''ఏమిటి నిర్మలా! మీ అన్నయ్య అందరితోటీ పందెమేనా?'' అంది ఉస్సురుమంటూ.

నిర్మల చెప్పింది. సిరి అబ్బకపోయినా చీడ అబ్బిందిట! తమ మేనమామ దగ్గర నేర్చుకున్నాడుట ఈ విద్య. చిన్ననాట బచ్చాలాటతో మొదలు కాలేజీలో చదివినా, ఇప్పుడు మంచి ఉద్యోగం చేస్తున్నా ఈ 'పందెం' అనే వ్యసనం అతన్ని వదలటం లేదు.

''అంటే, మీ అన్నయ్యే ఎప్పుడూ గెలుస్తుంటారా?'' అంది ఆమె ఆశ్చర్యపోతూ.

''అలాగని లేదు. ఓడినా గెలిచినా పందెం కాయటం మానడు. అన్నింట్లోనూ చాలా బాగా ఉంటాడు. కానీ ఇదొక్కటే తనకో బేడ్ హేబిట్ అయిపోయింది. కొత్త భార్యవని నీతో ఇంకా పందెం కాయటం లేదేమో! మరి కొన్నాళ్లాగు'' అని నవ్వింది నిర్మల.

తనతో తొలిరాత్రే పందెం కాసేడని ఇంకేం చెపుతుంది? పల్చగా నవ్వి ఊరుకుంది పద్మ.

★ ★ ★

పదహారు రోజుల పండక్కని భర్తతో పుట్టింటికి వచ్చింది పద్మ. కేరమ్స్ ఆటలో బావమరిదితో పందేలు కాస్తున్నాడు సుధాకర్. తన తమ్ముడు ఓడి ఎక్కడ నొచ్చుకుంటాడో అని వాడి చేతిలో రహస్యంగా వంద పెట్టి తన వేలువిడిచిన మేనమామగారింటికి వెళ్లింది.

''మీ కొత్త సంసారమెలా ఉందమ్మా!'' అని ఆప్యాయంగా పలకరించాడతను.

''బాగానే ఉంది మామయ్యా! కాని...'' అని నసిగింది.

''ఏమిటమ్మా! నీ సమస్యేమిటో మామయ్యకి చెప్పు'' అని మేనమామ భార్య చెప్పింది.

తన సమస్యేమిటో మేనమామకి చెప్పి ''అదేదో తను సరదాగా చేస్తున్నానని ఆయన అనుకుంటున్నారు కానీ అదో వ్యసనమైపోయిందని ఆయన గ్రహించటం లేదు. నలుగుర్లో ఉండగా ఎక్కడ ఎవరితో పందెం కాస్తారో అని

## ఆకర్షణ

**తారలు తమకి ఎలాంటి చిన్న అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకుంటారు. ఆ అవకాశాన్ని తమ ఇమేజ్‌ని పెంచుకోవడానికి వాడుకుంటారు. ఇప్పుడు కోయినా మిత్రా అలాగే చేస్తున్నట్టుంది. సినిమాల్లో అవకాశాలు ఎలా ఉన్నా ఆమె తనకెంతో ఇష్టమైన ఫ్యాషన్ పెరేడ్‌లలో క్యాట్‌వాక్‌లు చేస్తూ అందరిదృష్టిలో పడుతోంది. క్యాసీన్‌పై!**



హడలిపోతున్నాననుకో!'' అంది.

''మీ ఆయనకి నీ గురించి అన్ని విషయాలూ తెలుసునా?'' అని అడిగాడతను.

''నేను చెప్పకముందే ఎలా సేకరించారో నా గురించి చాలా విషయాలు చెప్పి నన్ను ఆశ్చర్యపరిచారు''

''సరే! ఓ ఛాన్సు తీసుకుందాం'' అని ఆమెకేం చేయాలో చెప్పాడతను.

★ ★ ★

ఆ సాయంత్రం గుడికి వెడదామంది పద్మ. సరేనన్నాడు సుధాకర్. మెడ సవరించుకుంటూ నిలబడిపోయింది.

''ఏమిటాలోచిస్తున్నావ్?'' అని అడిగాడు.

''కొత్త పెళ్లికూతురివి మెళ్లో నగలు తీయకూడదంటుంది అమ్మ. కానీ, బయటకి వెడుతున్నాం. ఎవరేనా బెదిరిస్తారేమోనని భయం!''


''బలేదానివే! పక్కన చెట్టంత మగాడ్ని ఉండగా నీకెందుకు భయం?'' అని నవ్వాడు.

''నిజంగా అలా జరిగితే?''

అలవాటుగా ''జరగదు. పందెం!'' అన్నాడతను.


''ఎంత?'' అంది పద్మ కావాలనే రెచ్చగొడుతూ.

''నువ్వెంతంటే అంత!'' అన్నాడతను అలవాటులో పొరపాటున.




## ఎదురుచూపు

**గడచిన ఏడాది సంజయ్‌దత్ సినిమాల్ని పరిశీలిస్తే ఎక్కువ చిత్రాల్లో అతిథి పాత్రల్లో కన్పించాడు. ఖాంగో ఛార్లీ, పరిణీత, విరుద్ధ్, షాదీ నెంబర్1, వాహ్ లైఫ్ హోతో ఐసీ చిత్రాల్లో కొన్ని పాటల్లో కన్పించిన సంజయ్ ఇప్పుడు జిందా, తథాస్తు చిత్రాల్లో పూర్తినిడివి ఉన్న హీరో పాత్రలో కన్పించనున్నాడు. మునుపటితో పోలిస్తే తన మైండ్‌సెట్‌ని మార్చుకున్న సంజయ్‌దత్ ఇప్పుడు సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నాడు.**



సరే పదమంది. పావుగంటలో గుడికి చేరారు. దైవదర్శనమయ్యాక గుడిమెట్ల మీద కూర్చుని కొబ్బరిముక్కలు తిన్నారు.

''అలా బయట చెట్ల కిందకి వెళ్లి కూర్చుందామా?'' అంది. అతను తలవూపి ఆమెననుసరించాడు. రావిచెట్టుకి, వేపచెట్టుకి మధ్య గుబుర్లున్నాయి. అక్కడికి పోయి కూర్చున్నారు.

''మీ ఊరు చాలా బాగుంది'' అంటూ అతనే కబుర్లు మొదలుపెట్టాడు. ఆమె ఊకొడుతూ కూర్చుంది.

ఇంతలో చెట్ల గుబుర్లోంచి ఎవరో ఓ గెంతు గెంతి వాళ్ల ముందుకి వచ్చాడు. తలమీద టోపీ, నల్ల కళ్లజోడు. చేతిలో బాకు. ''నీ నగలన్నీ తియ్యి'' అని ఆమెను బెదిరించాడు. అతని బొంగురు గొంతుకి అంత దాకా నవ్వుతున్న సుధాకర్ ముఖం నల్లబడిపోయింది.

భర్త వైపు బేలగా చూసింది పద్మ.

''అరిస్తే పొడిచేస్తాను'' అన్నాడా అగంతకుడు.

''ఏం చేయమంటారండీ?'' అంది ఆమె దిగాలుగా.

''తీసిచ్చెయ్!'' అన్నాడు సుధాకర్ కంగారుగా.

పద్మ మెడ దగ్గరకి చేతిని పోనిచ్చింది. ఇంకా ఆమె నగలు తీస్తోందనుకున్నాడు సుధాకర్. అతను కనుమూసి తెరిచేలోగా ఓ గెంతు గెంతి తన పిడికిలితో ఆ అగంతకుడి దవడ పగులగొట్టింది పద్మ. సుధాకర్ స్పృహలోకి వచ్చేసరికి అతగాడిని నేలకూల్చటం ఆ బాకుని ఊడలాక్కోవడం ''పదండి'' అని భర్త చేయి పట్టుకొని బయల్దేరదీయటం చకచకా జరిగిపోయాయి.

ఆమెకు కరాటే వచ్చని వాళ్లన్నయ్య చెప్పగా విన్నాడతను. కానీ ఇంత ప్రాక్టికల్స్ ప్రదర్శిస్తుందని అతనూహించలేదు. అందులో దొంగకి నగలిచ్చెయ్యమని తానంటూ ఉండగా ఆమె సాహసం చేయటం అతని కాశ్చర్యం కన్నా షాక్ తగిలించింది. ఓ గంట క్రితం 'చెట్టంత మగాడ్ని పక్కన ఉన్నాన'న్నాడు. ఆమెనెవరైనా ఎదుర్కొంటే తానెదుర్కొంటానని పందెం కాశాడు. మరిప్పుడు జరిగిందేమిటి? అతనికి కొరుకుడు పడని వాస్తవం!

''ఈ సంగతి ఎవరికీ చెప్పకండి!'' అంది ఆమె.

తాననాల్సిన మాటని ఆమె అనేసరికి అతనింకా బిక్కచచ్చిపోయాడు.

ఆ మర్నాడు... ప్రొద్దుటే వాళ్ల మేనమామగారింటికి పద్మ చేరేసరికి దవడకి కాపడం పెట్టుకుంటూ కనిపించాడాయన!

''కొట్టినా ఫర్వాలేదన్నారు కానీ మీ మామయ్యని మరీ అంత గట్టిగా కొట్టావేమిటే!'' అని మేలమాడింది మేనమామ భార్య.

''సారీ అత్తయ్యా! మా ఆయన మామయ్యని ఎక్కడ గుర్తుపడతారో అన్న భయం కొద్దీ త్వరగా సాగనంపాలని...'' అని నసిగింది.

''ఇంతకీ మీ ఆయన కాసిన పందెం సంగతి ఏమయింది?'' అని మేనమామ నవ్వాడు.

''ఏమో మరి! అప్పట్నించి ఇంతవరకు పందెం అన్నమాటంటే ఒట్టు!'' అని పద్మ ముసిముసిగా నవ్వింది.

అంతేకాదు... ఏడు నెలల తర్వాత పద్మకి సీమంతం చేసి పుట్టింటి వారు తీసుకువెళ్లటానికి వచ్చినప్పుడు ''మనకబ్బాయే పుడతాడు. పందెం!'' అని భర్తతో ఆమె కావాలని పరిహాసంగా అన్నప్పుడు-''అబ్బాయి అయితేనేం? అమ్మాయి అయితేనేం? నీ అందం పుణికిపుచ్చుకుని పుడితే చాలు!'' అని అన్నాడే కానీ మళ్లీ 'పందెం' అన్న మాటని మరెప్పుడూ ఎత్తలేదు సుధాకర్!

☆